క్లుప్తంగా

వినియోగదారుల హక్కుల దినోత్సవం ఆహ్వాన పత్రిక విడుదల


జాతీయ వినియోగదారుల దినోత్సవం ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్

నిడమర్రు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న ఢిల్లీ వేదికగా నిర్వహించే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను బుధవారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ జిల్లా చైర్మన్ మణికంఠ, వైస్ చైర్మన్లు నోచర్ల శ్రీనివాసరావు, సంకు నాగేషు, తుమ్మూరి ఆంజనేయులు ఉన్నారు.

ఎస్సీ, బీసీలపై చంద్రబాబుది కపట ప్రేమ


మాట్లాడుతున్న మంగరాజు

గణపవరం: ఎన్నికలు రావడంతో ఎస్సీ, బీసీలపై చంద్రబాబు కపట ప్రేమ కురిపిస్తున్నారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చీకటిమిల్లి మంగరాజు అన్నారు. బుధవారం గణపవరం మండలం ఎ.గోపవరంలో నిర్వహించిన మాలమహానాడు జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు బీసీ, ఎస్సీలకు చేసిందేమీ లేదని విమర్శించారు. బీసీలకు ప్రత్యేక డిక్లరేషన్ అంటూ ఇప్పుడు కొత్త నాటకానికి తెరతీశారని అన్నారు. బీసీ, ఎస్సీలకు గుర్తింపు ఇచ్చి అధికార, నామినేటెడ్ పదవుల్లో అగ్రభాగం కేటాయించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని అన్నారు. ఎస్సీ, బీసీల మద్దతు వైఎస్సార్ సీపీకే ఉంటుందని ఆయన అన్నారు. పవన్ కల్యాణ్ పూర్తిగా చంద్రబాబు ఉచ్చులో పడ్డారన్నారు. రాబోయే ఎన్నికలలో తెదేపా, జనసేన కూటమికి ప్రజలు షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వడం ఖాయమన్నారు. సర్పంచ్ పాతంశెట్టి శ్రీను, వైస్ సర్పంచ్ మీసాల రెడ్డి, మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సభ్యుడిని పరామర్శించిన ఎంపీ

పెదపాడు: మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గొట్టాపు నర్సింహరావును ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బుధవారం పరామర్శించారు. వైఎస్సార్ సీపీ మాజీ ఎంపీటీసీ గొట్టాపు నాగమణి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. పెదపాడు మండలంలోని పాత ముప్పర్రు గ్రామ శివారు బాగినాయుడు పాకలు గ్రామం వద్ద నాగమణి భర్త నర్సింహరావును ఎంపీ పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీధర్ మాట్లాడుతూ నాగమణి మరణం వైఎస్సార్ సీపీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు ముదుగురు సూర్యనారాయణ, బత్తుల ఏసురాజు, సంబంగి శ్రావణ్‌కుమార్, మాజీ సర్పంచ్ దాసరి పెదపాడు, దాసరి శ్రీను, గొట్టాపు రాంబాబు, గుణుపూరు మహేష్ పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత రైతులకు అండగా ప్రభుత్వం

భీమడోలు: తుఫాన్ వల్ల పంట దెబ్బతిన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుందని మండల వ్యవసాయాధికారిణి ఎస్‌పీవీ ఉషారాణి అన్నారు. భీమడోలు రైతు భరోసా కేంద్రంలో బుధవారం సాయంత్రం మిచౌంగ్ తుఫాన్‌లో పంట దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేసింది. మండల వ్యాప్తంగా 330 రైతులకు చెందిన 523 ఎకరాల్లోని వరి పంట నష్టపోయిందని, ఆ పంటకు ఇన్‌పుట్ సబ్సిడీ రూ.36.21లక్షల పరిహారాన్ని రైతులకు విడుదల చేసిందన్నారు. వీఏఏల పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం


భీమడోలులో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు

భీమడోలు: మహిళసాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అక్కాచెల్లెమ్మలకు పథకాలు అమలు చేస్తోందని జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం భీమడోలు మండల సమాఖ్య కార్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఏపీఎం సీహెచ్ సురేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీతోపాటు, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, ఎంపీడీవో టి.స్వర్ణలత పాల్గొని ప్రసంగించారు. అనంతరం ర్యాలీ, ప్రదర్శన చేసారు. పలువురిని ఘనంగా సన్మానించారు.డీపీఎం అనిత, ఈవోఆర్‌డీ ఏ.సుందరి, మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీరు పుష్కలం


శ్రీపర్రులో నిర్మించిన మైక్రో ఫిల్టర్ బెడ్లు


మాదేపల్లిలో నిర్మించిన సంపు, ఓవర్‌హెడ్ ట్యాంక్


గుడివాకలంకకు ఏర్పాటుచేస్తున్న పైప్‌లైన్ (ఫైల్)

- జగన్ హయాంలో తాగునీటి సమస్యకు చెక్
- రూ.10 కోట్లతో తాగునీటి వ్యవస్థ
- 11 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం
- 20 కిలోమీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు



ఏలూరు రూరల్: పెరుగుతోన్న జనాభాకు అనుగుణంగా తాగునీరు సమస్య పరిష్కారానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో పక్కా చర్యలు చేపట్టింది. దెందులూరు నియోజకవర్గం ఏలూరు రూరల్ గ్రామాల్లో కోట్ల రూపాయలు వెచ్చింది. తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చింది. నీటిని శుద్ధి చేసేందుకు మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేసింది. గ్రామ శివారు ప్రాంతాలకు సైతం తాగునీరు పుష్కలంగా అందేలా 8 నుంచి 10 అంతస్తుల ఎత్తులో 40 నుంచి 200 కిలో లీటర్ల సామర్థ్యం గల ఓవర్‌హెడ్ ట్యాంకులు 11 నిర్మించింది. వీటి నుంచి 20 కిలో మీటర్ల మేర కొత్త పైప్‌లైన్లు ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వంలో వేసవి కాలం వచ్చిందంటే ఏలూరు మండలం గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం గగ్గోల పెట్టేవారు. నేడు గ్రామాల్లో ఆ దుస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణాలు ఇలా..

మహేశ్వరపురం వద్ద రూ.1.90 కోట్లతో ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో పాటు మైక్రో ఫిల్టర్‌బెడ్లు, మాదేపల్లిలో రూ.80 లక్షలతో 200 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు, చాటపర్రులో రూ.1.3 కోట్లు, మల్కాపురంలో రూ.40 లక్షలతో 90 కేఎల్ రెండో ట్యాంకు, శ్రీపర్రు, గుడివాకలంక రూ.60 లక్షలతో రెండు 60 కేఎల్ ట్యాంకులు, రూ.21 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో పైప్‌లైన్ ఏర్పాటుచేశారు. మహేశ్వరపురం, తిమ్మారావుగూడెం, కలకుర్రులో రూ.44 లక్షల చొప్పున వెచ్చించి మూడు ట్యాంకులు, పైప్‌లైన్, కాట్లంపూడి, కోటేశ్వరదుర్గాపురంలో రెండు 40 కేఎల్ ట్యాంకులు, సుమారు రూ.2.37 కోట్లతో ప్రత్తికోళ్లలంక, మాదేపల్లి, కోటేశ్వదుర్గాపురంలో సీపీడబ్ల్యూఎస్ ట్యాంకు నుంచి పైప్‌లైన్ వేశారు. మొత్తం 660 క్యూబిక్ లీటర్ల సామర్థ్యం గల 11 ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మించారు.

సంతోషంగా ఉంది



గతంలో తాగునీటి కోసం పడ్డ వెతలు తలుచుకుంటేనే భయమేస్తుంది. మా తల్లిదండ్రులు కొల్లేరులో గోతులు తవ్వి నీరు తెచ్చుకున్నారు. మురుగు, కలుషిత నీరు తాగిన దుస్థితీ ఉంది. నీటి కోసం రోజుల తరబడి ఎదురు చూశాం. అలాంటి పరిస్థితి నుంచి నేడు అన్ని గ్రామాల్లో ట్యాంకులు కట్టి, ఫిల్టర్ వాటర్ సరఫరా చేస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

– బలే దుర్గ, పెదయానమిల్లి

20 ఏళ్ల వరకూ నీటి సమస్య ఉండదు



కొల్లేరు గ్రామాల్లో మరో 20 ఏళ్ల వరకూ తాగునీటి సమస్య ఉండదు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రభుత్వం నుంచి రూర్బన్ నిధులు సకాలంలో విడుదలయ్యేలా చేశారు. ప్రతి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించాం. ఊరంతా పైప్‌లైన్‌వేశాం. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చాం. మొండికోడు రిజర్వాయర్ నుంచి అన్ని కొల్లేరు గ్రామాలకు సరిపడా నీరు సరఫరా చేయాలన్న మా లక్ష్యం నెరవేరింది.

– పెన్మెత్స శ్రీనివాసరాజు, ఎంపీపీ

పైప్‌లైన్ నిర్మాణం



ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, మా గ్రామానికి తాగునీటి సమస్య తీరదనుకున్నాం. కానీ, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రూ.35 లక్షలు ఖర్చు చేసి, సుదూరంలోఉన్న మొండికోడు రిజర్వాయర్‌నుంచి మా గ్రామానికి పైప్‌లైన్ వేయడం నమ్మలేకపోతున్నాం. ఎమ్మెల్యే గార్కి ధన్యవాదాలు, అధికారులు గ్రావిటీ పెంచి మరింత తాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నాం.

– బలే నాగరాజు, పెదయాగనమిల్లి

నైతిక విలువలతో కూడిన విద్యతో రాణింపు


హెచ్‌ఎం బి.శ్రీనివాసరావుకు క్రికెట్ కిట్ పంపిణీ చేస్తున్న మేనేజర్ ఎం.మునేష్‌కుమార్, సిబ్బంది

భీమడోలు: నైతిక విలువలతో కూడిన విద్య ద్వారా యువత అన్ని రంగాల్లో రాణిస్తారని భీమడోలు కెనరా బ్యాంకు మేనేజర్ కంచుమర్తి మునేష్‌కుమార్ అన్నారు. భీమడోలు కెనరా బ్యాంకు ఆర్థిక సాయంతో సీఎస్ఆర్ పథకంలో భాగంగా బుధవారం భీమడోలు ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్‌ను పాఠశాల హెచ్‌ఎం బి.శ్రీనివాసరావుకు మేనేజర్ అందజేశారు. ఈ సందర్భంగా బీఎం మునేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించేందుకు బ్యాంకు యాజమాన్యం ఏటా నగదు పురస్కారాలను అందిస్తోందన్నారు. విద్యార్థులు విద్య, క్రీడారంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి.రాజీవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనులు వేగవంతం చేయాలి

దెందులూరు: మండలంలో నాడు-నేడు పనులు పాఠశాలల్లో వేగవంతం చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని దెందులూరు మండల విద్యాశాఖాధికారులు ఏవీఎస్‌వీ ప్రసాద్, కే.అన్నమ్మ అన్నారు. బుధవారం దెందులూరు మండల మానవ వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్‌ఎంలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓలు మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు మేరకు సమన్వయంతో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. ప్రగతిపై పాఠశాలల వారీగా చేపట్టిన పనులపై సమీక్షించారు. సమావేశంలో అన్ని పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు అందించడమే సీఎం జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి


అప్పనవీడులో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందించడమే లక్ష్యంగా సీఎం జగనన్న పనిచేస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో పేదలకు అందించిన ఇళ్ల స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్బయ్యచౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు 51 ఎకరాలు రూ.19 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసి అందించామని చెప్పారు. ఏపూరులో 12 ఎకరాలు, అప్పనవీడులో 10 ఎకరాలు కొక్కిరపాడులో 5 ఎకరాలు, వట్లూరులో 12 ఎకరాలు, కలపర్రులో 4 ఎకరాల స్థలం కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఎలాంటి ఖర్చులు లేకుండా ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందిస్తున్నామని చెప్పారు. అప్పనవీడులో 349 మందికి, ఏపూరులో 349 మందికి కొక్కిరపాడులో 230మందికి కలపర్రులో 157మందికి, వట్లూరులో 693 మందికి మొత్తం 1,778 మందికి ఇళ్ల పట్టాలు అందిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, పెదపాడు తహసీల్దార్ భావనారాయణ, ఎంపీడీవో తేజరతన్, సర్పంచ్ చిన్నా ఝాన్సీ, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీలు బుద్ధే రామసీత, వీరంకి బుజ్జి, రాజులపాటి నాగమల్లేశ్వరావు, కంభాల నాగరాజు, కొక్కిరపాడు, ఏపూరు, సర్పంచ్‌లు మరీదు రెడ్డియ్య, చోడగిరి రామకృష్ణ, బెజవాడ శేఖర్, గుజ్జుల నవీన్ పాల్గొన్నారు.

అభివృద్ధి.. సంక్షేమాన్ని వివరించండి

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీశ్రేణులు గ్రామంలో విస్తృతంగా పర్యటించి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. బుధవారం పెదవేగి మండలం కొండలరావుపాలెంలోని ఎమ్మె ల్యే కార్యాలయంలో పెదకడిమి, కే.కన్నాపురానికి చెందిన ముఖ్య నాయకులతో అబ్బయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఏలూరు రూరల్ మండలంలోని కోటేశ్వరదుర్గపురం, మల్కాపురం, చాటపర్రుకు చెందిన వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు.


కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

అభివృద్ధి ప్రదాత సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలి

దెందులూరు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామంతోపాటు శివారు ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. బుధవారం అలుగుల గూడెంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ జిల్లా కమిటీ సభ్యుల పోకల రాంబాబు ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్, రూ.32 లక్షలతో నిర్మించిన డ్రెయిన్లను ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రారంభోత్సవం చేశారు. కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ మరింత అభివృద్ధి, సంక్షేమం జరిగేందుకు వైఎస్సార్ సీపీకి ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. అలుగులగూడెం కమ్యూనిటీ హాల్‌కు మరో రూ. 5లక్షలు మంజూరు చేస్తామన్నారు. కొవ్వలిలో దెందులూరు ఏఎంసీ వైస్‌చైర్మన్ కాటి సుధాకర్, సర్పంచ్ ఇంతేటి మధులత గంగాధర్, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గురుపర్తి వరలక్ష్మి రంగారావు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మించిన నూతన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. 78 మందికి ఇంటి స్థల పట్టాలు పంపిణీ చేశారు. వార్డు సభ్యుడు కాంద్రు ప్రసన్నరాణి రవి, వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్, గ్రామ నాయకులు కమ్ముల రవికుమార్, నల్లమిల్లి లెనిన్, కాంద్రు శ్రీను, నల్లమిల్లి జాన్, తుత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీలు నాగరాజు, ఆనంద్, సాలిగూడెం సర్పంచ్ సనిపల్లి విష్ణు, జిల్లా కార్యదర్శులు గొల్ల వీరాస్వామి, వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు పాల్గొన్నారు. కొవ్వలిలో ఏఎంసీ వైస్‌చైర్మన్ కాటి సుధాకర్, నాయకులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా


వెంకట్రాజపురంలో బోరు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

గణపవరం: గణపవరం మండలం వెంకట్రాజపురంలో ప్రజలు తాగునీటికి అల్లాడిపోతున్నారని, చెరువులోని కలుషిత నీటిని సరఫరా చేస్తున్నారని పచ్చ పార్టీ నాయకులు, ఎల్లో మీడియా చేస్తున్నది కేవలం దుష్ప్రచారమేనని ఆ గ్రామ సర్పంచ్ మల్లంపల్లి సురేష్ విమర్శించారు. ఇటీవల గ్రామంలోని ప్రజలకు చెరువులోని కలుషిత నీటిని సరఫరా చేస్తున్నారంటూ ప్రతిపక్ష నేతలు దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. గ్రామంలోని ఏకైక మంచినీటి చెరువులో నీరు ఇటీవల పసర్లు వచ్చి పాడవడంతో పది రోజుల క్రితం చెరువు వద్ద యుద్ధప్రాతిపదికన బోరు వేయించామన్నారు. బోరు ద్వారా స్వచ్ఛమైన నీరు రావడంతో పడటంతో ప్రజలకు ఆ నీరు అందిస్తున్నామని వివరించారు. గ్రామానికి మంచినీరు అందించే మొయ్యేరు ఛానల్ పంట కాలువలోకి అక్రమంగా ఏర్పాటు చేసిన చేపలు, రొయ్యల చెరువుల నీరు గ్రామాల్లోని మురుగు డ్రెయిన్లలోకి నీరు చేరి ఆనీరు మంచినీటి చెరువులకు చేరుతోందని, అందువల్ల చెరువులో నీరు పాడవుతోందన్నారు. పిప్పర పంట కాల్వ నుంచి వచ్చే పైపులైను మరమ్మతులకు గురవడంతో చెరువులోకి నీరు నింపే అవకాశం లేదన్నారు. పైపులైన్లు మరమ్మతులు పూర్తయ్యేలోగా బోరు ద్వారా మంచినీరు అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వాసుబాబు సహకారంతో చెరువును పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించామని సర్పంచ్ అన్నారు.త్వరలో చెరువులోకి కొత్తనీరు నింపుతామన్నారు.

మండలాభివృద్ధికి ప్రత్యేక కమిటీలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రణవి

ఏలూరు రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏలూరు రూరల్ మండల గ్రామాల అభివృద్ధికి మూడు రకాల ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు తెలిపారు. బుధవారం ఏలూరులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, భవనాలు, కల్వర్టులు, డ్రెయిన్ల అభివృద్ధికి పరివేక్షించే వర్క్స్ కమిటీ వేశామని, చైర్‌పర్సన్‌గా బలే సత్యప్రసాద్, సభ్యులుగా కాకర్ల తంబి, మోరు రజని, బొమ్మువరపు మణెమ్మ సభ్యులుగా ఉంటారని తెలిపారు. వ్యవసాయం, పశుసంవర్ధక, ఫిషరీస్, వాటర్‌హెడ్స్, తాగునీరు అభివృద్ధి పనుల పరివేక్షించే సహజ వనరులు కమిటీకి చైర్మన్‌గా పెన్మెత్స శ్రీనివాసరాజు, మండల శైలజ, గుత్తా గంగాభవాణి, మూరుమూడి జ్యోతిజరీనా, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, ఎస్సీ, ఎస్టీ, బీసీ, స్త్రీశిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం పరివేక్షించే మానవ వనరుల కమిటీలో చైర్ పర్సన్‌గా బోడిగడ్డ కుమారి, నరహరశెట్టి నాగమణి, గండికోట నాగరాజు, బలే స్వాతిని నియమించామని వివరించారు. ఎంపీడీఓ బి ప్రణవి మాట్లాడుతూ మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులతో కలిసి విధులు నిర్వహిస్తారని చెప్పారు. సభ్యులు, అధికారులు పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. సర్పంచ్‌లు తెనాలి యోహాన్, బలే నాగప్రసాద్, గుడిపూడి రఘు, వర్రే లక్ష్మీదుర్గ, వేజెళ్ల గోపాలకృష్ణంరాజు, పత్యాల సునీత హాజరయ్యారు. ఏపీఓ కిషోర్, పీఆర్ ఏఈ కృష్ణమోహన్, ఇతర అధికారులు తమ శాఖల ప్రగతిని వివరించారు.

నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల అభివృద్ధి


గుండుగొలనులో అధికారులకు సూచనలందిస్తున్న రాష్ట్ర చైర్మన్ యనమల నాగార్జున యాదవ్

భీమడోలు: రాష్ట్రంలో నాడు- నేడు పథకం ద్వారా రూ.17వేల కోట్లు వెచ్చించి ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చి దేశ చరిత్రలోనే ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక వసతుల సదుపాయాల కల్పన సంస్థ చైర్మన్ యనమల నాగార్జున యాదవ్ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం జిల్లా అధికారుల బృందంలో కలిసి ఆయన గుండుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నాడు -నేడు తొలి దశ నిర్మాణ పనులను, పాఠశాలలో మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. హెచ్‌ఎం సునీతను ఆయన దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అయినపర్తి భాస్కర్‌కుమార్, ఈఈ ఎం.సదాశివరావు, డిప్యూటీ ఈఈ ఏ.కోటేశ్వరరావు, సైట్ ఇంజనీర్లు ఎస్.వెంకట ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈవో కార్యాలయంలో తనిఖీ

దెందులూరు: సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి సోమశేఖర్ బుధవారం దెందులూరు ఎంఈవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. విద్యాశాఖలో లక్ష్యాలు అమలు తీరుపై అంశాల వారీగా ఎంఈవోలు ఏవీఎస్‌వీ ప్రసాద్, అన్నమ్మతో సమీక్షించారు. ఏఎల్ఎస్‌వో కో-ఆర్డినేటర్ రాధాకృష్ణ, అధికారిణి రాధిక ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలు

భీమడోలు: సూరప్పగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని 407 మంది తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించారు. తొలుత ఈ శిబిరాన్ని సర్పంచ్ వెజ్జు బాలాజీ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ ప్రారంభించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, జనరల్ వైద్యులు ఈ.కల్యాణి, ఆర్థోపెడిక్ వైద్యులు ఏ.సాయిచంద్రశేఖర్ రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైఎస్సార్ కంటి వెలుగులో వైద్య నిపుణులు కంటి పరీక్షలు చేసారు. 8 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు.ఈవోఆర్‌డీ ఏ.సుందరి, గ్రామ కార్యదర్శి ముత్తయ్య, ఎంపీటీసీ ఇంజేటి జూనియర్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ కృషి


చేబ్రోలులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు కరణం బుజ్జి

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల అభ్యున్నతికి కృషి చేసిందని ఆ పార్టీ నాయకులు, గ్రామ మాజీ సర్పంచి కరణం బుజ్జి అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారాన్ని చేబ్రోలులో ప్రారంభించారు. ఐదేళ్లుగా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన పథకాలను వివరించారు. ప్రచారంలో నారాయణపురం సొసైటీ చైర్మన్ యెలిశెట్టి పాపారావుబాబ్జి, ఎంపీటీసీ రాయిలక్ష్మి, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ముత్తా బుజ్జి, ఆకుల రాజా, సయ్యద్ షాజహాన్ పాల్గొన్నారు. కైకరం అరుంధతీపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం సాగించారు. పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు పుప్పాల గోపి, ఎంపీటీసీ సభ్యులు పంతులు వెంకన్న, నాయకులు చిన్నం అనిల్, కొరిపల్లి శ్రీనివాస్, మట్టా మురళి, ఎలిశెట్టి శ్రీనివాస్, గంజి ప్రభాకర్, నక్క శ్రీను, సలగల బాస్కరరావు, కొల్ల బత్తులనాగరాజు, రంధి జయ పాల్గొన్నారు.

గ్రామాల్లో సాయుధ బలగాల కవాతు


కురెళ్లగూడెంలో కవాతును నిర్వహిస్తున్న సీఐ రవికుమార్, ఎస్సై సుధాకర్, సాయుధ బలగాలు

భీమడోలు: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం సంభవించకుండా, ప్రశాంత వాతావరణం కలిగి ఉండేలా బుధవారం మండలంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో సాయుధ బలగాల కవాతును నిర్వహించారు. సీఐ బీబీ రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వై.సుధాకర్ నేతృత్వంలో అంబర్‌పేట, కురెళ్లగూడెం, లింగంపాడులో పారా మిలటరీ బలగాలు, పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

భీమడోలులో 'మత్స్య సాగు బడి'

భీమడోలు: ఆక్వా సాగును బలోపేతం చేసేందుకు మత్స్య సాగుబడి దోహదపడుతుందని మండల మత్స్యశాఖాభివృద్ధి అధికారిణి ఎస్.దుర్గాభవానీ అన్నారు. భీమడోలులోని ఆక్వా రైతు వేగేశ్న నాగపృథ్వీరాజుకి చెందిన 33.38 ఎకరాల ఆక్వా చెరువు వద్ద బుధవారం మత్స్యసాగు బడి కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. వీఎఫ్‌ఏ ఏ.శివసాయి, టి.రాజేష్, జి.సత్యవాణి, ఎస్‌కే రఫీ, జి.సరోజ, ల్యాబ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.